



ఆదిలాబాద్-మంచిర్యాల





తెలుగు దినపత్రిక
సూర్య
♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

శనివారం, 23 డిసెంబర్ 2023 10 పేజీలు





**-జిల్లాల ఏర్పాటు అనంతరం భూముల ధరలకు రెక్కలు**

**-సామాన్యులకు చుక్కలు చూపిస్తున్న భూముల ధరలు**

**-యదేచ్ఛగా ప్రభుత్వ భూములు కబ్జాలు పట్టించుకోని రెవెన్యూ అధికారలు**

**-అందిన కాడికి కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూములు**

**-నిర్మాణాలు జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న పట్టణ ప్రణాళిక విభాగం అధికారి**

**మంచిర్యాల బ్యూరో,**
**డిసెంబర్22,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం పరిపాలన సౌలభ్యం కోసం నూతన జిల్లాలను ఏర్పాటు చేయడం జరిగింది.పారిశ్రామికి ప్రాంతానికి సమీపంలో ఉన్న మంచిర్యాలను జిల్లాగా ప్రకటించడంతో ఇక్కడి భూములకు అమాంతం రెక్కలు వచ్చాయి.పెరిగిన ధరలు ఆకాశాన్ని అంటుతుండడంతో సామాన్యులు కొనుగోలు చేయలేని స్థాయికి ఇక్కడి భూముల ధరలు చేరుకున్నాయి.ఒక వైపు రోజు రోజుకు పెరుగుతున్న జనభా తరుగుతున్న భూములు.దీనికి తోడు జిల్లా కేంధ్రాన్ని నస్పూర్‌లో ఏర్పాటు చేయడంతో ఇక్కడి భూములకు ఎక్కడలేని ధరలు పలుకుతున్నాయి.పారిశ్రామికి ప్రాంతంకు అతి చేరువలో ఉండడమే కాకుండా ఇటీవల జిల్లా కేంధ్రాన్ని ఏర్పాటు చేయడంతో భూకబ్జాదారుల కండ్లు ప్రభుత్వ భూములపై పడ్డాయి.నస్పూర్ సర్వే నంబర్ 42లోని ప్రభుత్వ భూములను ఎవరికి వారు కబ్జాలు చేస్తూ క్రయ విక్రయాలను చేస్తూన అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు.ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు జాతీయ రహదారికి ఆనుకొని జరుగుతున్న తతంగా చూస్తూ సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తున్నది.గతంలో నిరుపేదలు సర్వే నంబర్ 42లో గుడిసెలు వేసుకొని ఉంటే వారిని పోలీసులతో దైర్జన్యంగా అక్కడి నుండి ఖాళీ చేపించి ఊరికి దూరంగా ఉన్న ప్రాంతానికి వెళ్ళేలా చేశారు.అదే ప్రాంతంతో ఇప్పుడు కబ్జాలు జరుగుతున్న పట్టించుకోక పోవడం వెనక మామూళ్ళ బాగోతం ఏమైన ఉన్నదా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి.

## ప్రభుత్వ రికార్డులలో మిగులు ...వాస్తంలో ఉన్నట్లా లేనట్లా..?

నస్పూర్ తహసిల్దార్ కార్యాలయంలోని రికార్డులలో మాత్రం ప్రభుత్వ భూములు ఉన్నట్లుగా చెపుతున్నప్పటికి వాస్తవంలో అలాంటి పరిస్థితి ఉన్నట్లు లేదని ప్రజలు పేర్కోంటున్నారు.ఖాళీ జాగా కనబడితే పలుకుబడి కలిగిన వారు ప్రభుత్వ భూములను కబ్జాలను చేస్తూన దానికి ప్రహారీల గోడలను నిర్మిస్తూన తమ ఆదీనంలోకి తీసుకుంటున్నారు.అలాంటి వాటిని తొలగించాల్సిన రెవెన్యూ అధికారలు సైతం వారికే అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ప్రజల గగ్గోలు పెడుతున్నారు.సామాన్యులు గుడిసెలు వేసుకొని జీవిస్తే ప్రభుత్వ భూములను ఆక్రమించారని ఆగ మేఘాల మీద ఖాళీ చేయించిన అధికారులు కబ్జాలకు గురవుతున్న కోట్లాది ప్రభుత్వ భూమి పట్టించుకోకుండా ధృతరాష్ట్రుడిగా వ్యవహిరించడం ఎంత వరకు సమంజసమని ప్రజలు రెవెన్యూ అధికారుల తీరును ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా అధికార యంత్రాంగం నస్పూర్ సర్వే నంబర్ 42లో పంపిణీ చేసిన భూమి ఎంత?మిగులు భూమి ఎంత? అనే లెక్క తెల్సాన అవసరం ఎంతైనా ఉన్నదని ప్రజలు భావిస్తున్నారు.

## పదవతరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి..కలెక్టర్ రాహుల్ రాజ్





2 లో


## యువత మత్తు, మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా చర్యలు తీసుకోవాలి..జిల్లా పాలానాధికారి ఆశిష్ శాంగ్వాన్




2 లో


# ఎంపీల సస్పెన్షన్ అప్రజాస్వామికం

### -ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు కంది శ్రీనివాస్

**ఆదిలాబాద్ డిసెంబర్ 22 సూర్య మేజర్ న్యూస్,**



ఇటీవల లోక్ సభ రాజ్యసభలో ఎంపీల సస్పెన్షన్ చేయడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ నియోజకవర్గ బాధ్యులు కంది శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు అట్టి పరంపరను ను ఖండిస్తూ ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు స్థానిక ఎన్టీఆర్ చౌక వద్ద నిరసన చేపట్టారు.సేవ్ ఇండియా అంటూ కేంద్రానికి వ్యతిరేకంగా చేసిన నినాదాలతో చౌక్ పరిసరాలు మార్మోగాయి.పార్లమెంట్‌లో కేంద్రం.ఒక నియంతగా వ్యవహరిస్తోందని ప్రశ్నించిన ప్రతిపక్షాల గొంతునొక్కే చర్యను బీజేపీ ప్రభుత్వం మానుకోవాలని అన్నారు. లోక్ సభలో భద్రతా వైఫల్యంపై చర్చకు పట్టు బట్టిన ఎంపీలను సస్పెండ్ చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసిందని ఆరోపించారు. అటు భద్రతా వైఫల్యానికి ఎంపీల సస్పెన్షన్‌కి బీజేపీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్,మాజీ డీసీసీబీ అధ్యక్షులు ముడుపు దామోదర్ రెడ్డి,నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# పదవతరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి..కలెక్టర్ రాహుల్ రాజ్



**ఆదిలాబాద్ డిసెంబర్ 22 సూర్య మేజర్ న్యూస్,** పదవతరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక డైట్ కళాశాలలో పదవతరగతి విద్యార్థుల పరీక్షలు,ఇతర అంశాలపై విద్యాశాఖ అధికారులు,ఉపాధ్యాయులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పదవతరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకొని, విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు. నిర్ణీత గడువులోగా సబ్జెక్టుల వారిగా సిలబస్ ను పూర్తిచేసి, చదువులో వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతం పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పదవతరగతి పూర్తైన ప్రతి విద్యార్థి కళాశాలల్లో ప్రవేశాలు పొందేలా సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. జిల్లాలో రీడ్ టూ రూమ్ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పఠన నైపుణ్యం పెంచేలా ప్రోత్సాహం అందించడం జరుగుతుందని, ప్రాథమిక స్థాయి విద్యార్థులకు చదవం, రాయడం వంటి నైపుణ్యాలు అభివృద్ధి చెందేలా శిక్షణ అందించడం జరుగుతుందని వివరించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నిర్వహణలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యార్థులు క్యూ లైన్ పాటించేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి టి. ప్రణీత, మండల విద్యాధికారి జయశీల, సెక్టోరల్ అధికారి నారాయణ, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు,మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా చర్యలు తీసుకోవాలి

### ..జిల్లా పాలనాధికారి ఆశిష్ శాంగ్వాన్

**నిర్మల్ ప్రతినిధి,డిసెంబర్22,సూర్య మేజర్ న్యూస్** యువత మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా పాలనాధికారి ఆశిష్ శాంగ్వాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి నార్కోటిక్ కంట్రోల్ కో ఆర్డినేషన్ కమిటీ యాక్షన్ ప్లాన్ పై సమావేశం నిర్వహించారు. యువత చెడు మార్గాల్లో వెళ్లకుండా సంబంధిత అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో గంజాయి పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని, దీనికి యువత అలవాటు పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని దీనిని మొగ్గలోనే తుంచేయాలని అన్నారు.



సమావేశంలో పాల్గొన్న అధికారులు

మాదకద్రవ్యాల కట్టడి పై రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుందన్నారు. మత్తు పదార్థాలకు ముఖ్యంగా యువత ఆకర్షితులయ్యే అవకాశం ఉన్నందున దీనిని అరికట్టాలని అన్నారు. విద్యా సంస్థలలో డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేసి వారానికి ఒకసారి సమావేశాలు నిర్వహించి విద్యార్థులకు దీనిపట్ల అవగాహన కల్పించాలన్నారు. ప్రతినెల జిల్లా స్థాయిలో, విద్యా సంస్థలతో పాటు మహిళా సంఘాలు, లోకల్ బాడీలలో కూడా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించి జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా రూపొందించాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రైతులు తమ పంట పొలాల్లో గంజాయి మొక్కలు పెంచకుండా వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షించాలన్నారు. గంజాయి పెంచే రైతులకు ప్రభుత్వం నుండి రైతుబంధు, రైతు బీమా లాంటి పథకాలు అందవని తెలపాలని సూచించారు. జిల్లా సరిహద్దు ప్రాంతాల నుండి మత్తు పదార్థాలు రాకుండా నిరోధించేందుకు గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. దీని పై అన్ని పాఠశాలలు కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. క్రిస్మస్, న్యూఇయర్ సందర్భంగా నిర్వహించే ఈవెంట్లలో మాదకద్రవ్యాలు వినియోగించరాదని సూచించారు. జిల్లాలో డ్రగ్స్ ను అరికట్టేందుకు పోలీసు, రెవెన్యూ ఫారెస్ట్ ,ఎక్సైజ్, వ్యవసాయ శాఖలు సంయుక్తంగా పనిచేసి ఎలాంటి సమాచారం అందిన వెంటనే పోలీసు శాఖకు తెలియపరచాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన అహ్మద్, ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, డీఎస్పీ, ఎక్సైజ్, ఫారెస్ట్ , విద్యాశాఖ,డిఎం అండ్ హెచ్ఓ,డ్రగ్స్ ఇన్స్పెక్టర్ అగ్రికల్చర్, రెవెన్యూ, సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని సవరించాలి

### ..ధర్మ సమాజ్ పార్టీ నాయకుల డిమాండ్

**నేరడిగొండ డిసెంబర్ 22 సూర్య మేజర్ న్యూస్,** ఎన్నికల సమయంలో మహిళలకు ఉచిత ప్రయాణం కలిపిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల్లో మహాలక్ష్మి పథకం అట్టి పథకాన్ని డిసెంబర్ తొమ్మిదిన సోనియాగాంధీ,జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి,రాష్ట్రంలో అమల్లోకి తెచ్చారు. కానీ అట్టి ఉచిత ప్రయాణంలో చాలా అనర్థాలు, నష్టాలు జరుగుతున్నాయని,అందుకని హేతుబద్ధంగా ఈ ఉచిత ప్రయాణాన్ని సవరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ,శుక్రవారం ధర్మ సమాజ్ పార్టీ నాయకులు,పలు సూచనలు, డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని, నేరడిగొండ మండల తాసిల్దార్ సంతోష్ రెడ్డికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బస్సులో మహిళ ఉచిత ప్రయాణాన్ని తెల్ల రేషన్ కార్డు ఉన్న పేద మహిళలకు మాత్రమే అవకాశం కల్పించాలని సూచించారు.అదేవిధంగా నెలకు లక్ష రూపాయలు సంపాదించే మహిళా ఉద్యోగస్తులకు ఉచిత ప్రయాణాన్ని వర్తింప చేయకూడదని అన్నారు. ఉచిత ప్రయాణం ప్రభావం ఆటో కార్మికుల పై పడుతుంది తద్వారా ఆటో కార్మికులకు తీవ్ర నష్టానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ నష్టాన్ని భరించడానికి ఆటో నడిపే కార్మికుడికి నెలకు రూ. మూడు వేల చొప్పున ఆర్థిక సహకారం అందించాలని, డిమాండ్ చేశారు.ఇచ్చిన తగు సూచనలు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, జి శ్రీకాంత్,శ్రీను,లక్ష్మణ్, ఖాదర్ పాషా,జి గంగన్న,జి సతీష్,తదితరులు పాల్గొన్నారు.



తాసిల్దార్ సంతోష్ రెడ్డికి వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

# ఘనంగా ఎమ్మెల్సీ దండే విఠల్ జన్మదిన వేడుకలు



**ఆసిఫాబాద్ ప్రతినిధి 22 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్:** అదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ జన్మదిన వేడుకలు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు జిల్లా కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అంతకముందు బ్లాంకెట్లు పంపిణీ చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ గంధం శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుండ వెంకన్న , సయ్యద్ నిసార్, ఎండి అహ్మద్, గోపాల్ నాయక్, తన్వీర్ అహ్మద్, ముజాహిద్ , షహబాజ్ తదితరులు పాల్గొన్నారు.సమావేశంలో

# బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం.ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**గుడిహత్నూర్ డిసెంబర్ 22 సూర్య మేజర్ న్యూస్** బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని డోంగర్ గావ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు దోమకొండ సుధాకర్, ఇల్లు గురువారం (షార్ట్ సర్క్యూట్) అగ్ని ప్రమాదంతో కాలి బుడిదైన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే శుక్రవారం బాధిత కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. ఇంటికి వెళ్ళి ఇంటిని పరిశీలించారు. షార్ట్ సర్క్యూట్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తక్షణ సహాయము క్రింద 50 వేల రూపాయలు,స్వతహాగా బాధితునికి అందించారు.అనంతరం స్థానిక తహశీల్దార్ కవిత రెడ్డితో ఫోన్ లో మాట్లాడి ప్రభుత్వ పరంగా సహాయం అందించాలని కోరారు. గ్రామ ఉప సర్పంచ్ తాహిర్,కూడా 5 వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధర్య పడవద్దని,బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వపరంగా,ఆదుకునేందుకు కృషి చేస్తానని,ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ ప్రజాప్రతినిదులు నాయకులూ కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

సూర్య

శనివారం,23 డిసెంబర్ 2023

# రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**నిర్మల్ ప్రతినిధి,డిసెంబర్22,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ నిర్మల్ లోని ఎన్ టి ఆర్ స్టేడియంలో శుక్రవారం జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు.అంతకుముందు విద్యార్థులతో గౌరవ వందనం స్వీకరించి జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పది జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులు హైదరబాద్, నల్గొండ, ఖమ్మం, వరంగల్, మహబూబ్ నగర్, మెదక్, రంగారెడ్డి,కరీంనగర్,నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల క్రీడాకారులు రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో గెలిచి జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు.ఆటలు పిల్లలు మానసిక ఒత్తిడిని అదిగమించడానికి ఎంతో ఉపయోగపడతాయని, మానసిక ఉల్లాసానికి,ఆత్మ స్థైర్యాన్ని ఈ క్రీడలు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. ఈ పోటీలు రేపటి వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.సాఫ్ట్ బాల్ అండర్ 17 బాలురు, బాలికలు 10 జిల్లాల నుండి 10 టీములు వారిగా పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఇక్కడ గెలిచిన వారు రాజస్తాన్ బికనూర్‌లో ఉంటుందని, ఈ పోటీలకు 400 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. తదనంతరం స్వయంగా సాఫ్ట్ బాల్ ఆడుతూ పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఈశ్వర్, డివైఎస్ఓ. నఫియా ఖాన్, ఏసీజీ పద్మ, డిపిఆర్ఓ.తిరుమల,జిల్లా సాఫ్ట్ బాల్,ప్రసిడెంట్ దశరదం, సెక్రెటరీ అన్నపూర్ణ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు భక్తి భావనతో మెలగాలి

### - ఎమ్మెల్యే అనిల్ జాదవ్

### - ఘనంగా శబరి మాత 22వ వార్షికోత్సవ కార్యక్రమం

**నేరడిగొండ డిసెంబర్ 22 సూర్య మేజర్ న్యూస్,**

ప్రతి ఒక్కరూ భక్తి భావనతో మెలగాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్



అన్నారు. మండలంలోని బుద్దికొండ గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ శబరి మాత 22వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. అట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై, ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమనికి విచ్చేసిన ఎమ్మెల్యే కు,ఆలయ కమిటీ సభ్యులు,శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి రాథోడ్ సజన్,బోథ్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు మండల బిఆరెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటా.ఎమ్మెల్యే బొజ్జు పటేల్

### -కాలినడకన వెళ్లి సుద్దగూడా గ్రామంలో బిటి రోడ్డు పనులు ప్రారంభించిన,ఎమ్మెల్యే

**అదిలాబాద్ ,డిసెంబర్ 22 , సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ నియోజకవర్గ ప్రజల కోసం 24 గంటలు అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శు క్రవారం ఉట్నూరు మండలంలోని ఎన్టీఆర్ చౌరస్తా నుండి కాలినడకన వెళ్లి సుద్దగుడా గ్రామంలో రెండు కోట్ల వ్యయంతో కూడిన బీటి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. అక్కడి నుండి కల్లురుగుడా కాలినడకన చేరుకోగా గ్రామస్తులు ఆయనకు డోలు వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ స్వగ్రామం కల్లురుగుడాలో పెర్స పెయిన్లతో పాటు హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.తల్లిదండ్రులకు కొత్త బట్టలు పెట్టారు.అనంతరం గ్రామస్థులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రజల సంక్షేమాన్ని ఆకాంక్షించే ఏకైక ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఎక్కడ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొస్తే ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి



చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా అవగాహన కల్పించాలి

### -కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రి రమిత్ మౌర్య

**ఆదిలాబాద్ డిసెంబర్ 22 సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను జిల్లాలో విస్తృత అవగాహన కల్పించి అమలు పరచాలని కేంద్ర పంచాయతీ రాజ్,మంత్రి రమిత్ మౌర్య అన్నారు.భారత్ సంకల్ప వికాసిత్ యాత్రలో భాగంగా,శుక్రవారం తాంసి మండల కేంద్రంలో నిర్వహించిన కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లా లో 6 ప్రచార వాహనాలతో సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 13.5 కోట్లకు పైగా నీటి కుళాయి కనెక్షన్లు, 11 కోట్ల మందికి పైగా రైతులకు 2.6 లక్షల కోట్ల ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు 4 కోట్ల పక్క ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని, ప్రధానమంత్రి ఉజ్వల యోజన క్రింద 10 కోట్ల గ్యాస్ కనెక్షన్లను ఇవ్వడం జరుగుతుందని అన్నారు.అర్హులైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపి కోరారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్విస్తున్నామని, అర్హులైన లబ్ధిదారులు,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్,డీమ్ హెచ్ ఓ నరేందర్ రాథోడ్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





## ప్రొఫెసర్ కోదండ రామ్ ను కలిసిన జిల్లా నాయకులు, బి.జి.ఆర్.



ప్రొఫెసర్ కోదండ రామ్‌కు పూలబొకేను అందిస్తున్న దృశ్యం

**ఆదిలాబాద్ ,డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ఉద్యమ నాయకుడు, ప్రొఫెసర్ కోదండ రామ్, ను శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,డిసిసిబి డైరెక్టర్ బాలూరి గోవర్ధన్ రెడ్డి,దుర్గం రాజేశ్వర్,హైదరాబాదులో మర్యాద పూర్వకంగా ఆయన్ని కలిసి పూలబొకే ను అందించారు.ఈ సందర్భంగా గత ప్రభుత్వం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని విద్యార్థుల యూనివర్సిటీ పరిధిని మారుస్తూ తీసుకున్న నిర్ణయం నేటికి అమలు కావడం లేదని, ఆయన దృష్టికి తీసుకువచ్చారు.గతంలో కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలను తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోకి, మంచిర్యాల,కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలను శాతవాహన యూనివర్సిటీ పరిధిలోకి మార్చినా సంగతి గుర్తు చేశారు. అయితే ఈ ఫైల్ గత 5 సంవత్సరాలు గా మాజీ ముఖ్యమంత్రి వద్ద ఉండటం, ఆయన దీనిపై దృష్టి పెట్టకపోవడంతో,ఇప్పటికీ పెండింగ్ లో ఉందని,కోదండరాం దృష్టికి తీసుకెళ్ళారు. స్పందించిన ఆయన,త్వరలో ఈ విషయంపై ఆరా తీస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

## నేడు ఆదిలాబాద్ లో అధికారికంగా క్రిస్మస్ పండుగ వేడుకలు

**అదిలాబాద్ డిసెంబర్ 22 సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 2023 సంవత్సరానికి సంబంధించి క్రిస్మస్ వేడుకలను అధికారంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్టియు, భవన్లో శనివారం సమయం 6:00 గంటలకు నిర్వహిస్తున్నట్లు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి,రమేష్ రాథోడ్ శుక్రవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఆదిలాబాద్, నియోజకవర్గ క్రైస్తవ సమాజం,పాస్టర్స్,కమ్యూనిటీ పెద్దలు వేడుకలకు హాజరుకావాలని కోరారు.

సూర్య



# ఉచిత బస్సు ప్రయాణం మాకెప్పుడో...?

- ఉచితమైన ఊరికి రాని బస్సులు
- ప్రభుత్వం మారిన తిప్పలు తప్పడంలేదు
- అటో ప్రయాణం తప్పడంలేదు

**బెజ్జూర్ ,డిసెంబర్22,సూర్య మేజర్ న్యూస్**

బెజ్జూర్ మండలంలోని పలు గిరిజన గ్రామాలు ఇప్పటికీ బస్సు సౌకర్యానికి నోచుకోవడం లేదు.నాయకులు అధికారులు తమను పట్టించుకోవడంలేదని వారు ఆవేదన చెందుతున్నారు.తాము ఏమి పాపం చేశామని ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన తమను పట్టించుకునే వారే కరువయ్యారని బస్సు వచ్చిన అది మూన్నాళ్ళ ముచ్చటగానే మిగిలిపోతుందని వారు దిగులు చెందుతున్నారు. మండలంలోని సుస్మీర్, సోమిని, మొగవెల్లి, ఇప్పలగూడ, బండలగూడ,చింతలపల్లి,గెర్రెగూడ,నాగేపల్లి తదితర గిరిజన గ్రామాలకు కుష్ణపల్లి మీదుగా సోమిని వరకు గత సంవత్సరంలో బస్సు వెళ్లినప్పటికీ అది మూన్నాళ్ళ ముచ్చటగానే మిగిలింది.వేసవికాలంలో మాత్రమే నడిచి వర్షాకాలం ప్రారంభమైందంటే వెంటనే అధికారులు బస్సును నిలిపివేశారు.కుష్ణపల్లి,సోమిని గ్రామాల మధ్యలో అటవీ ప్రాంతంలో రెండు ఒర్రెలు ఉన్నాయి.అవి వర్షాకాలంలో ప్రవహిస్తుండడంతో వాటి కారణంగా అధికారులు బస్సును నిలిపివేశారు.గత ప్రభుత్వంలో ఈ ఒర్రెలపై వంతెనలు మంజూరైనప్పటికీ అటవీ శాఖ అనుమతుల కారణంగా వంతెనలు నిర్మించలేదు.ఈ కొత్త ప్రభుత్వంలోనైనా వంతెనలు నిర్మించి నిరంతరయంగా బస్సు సౌకర్యాన్ని కల్పించాలని ఆయా గ్రామాల గిరిజన ప్రజలు కోరుతున్నారు.వర్షాకాలం దాటి నెలలు గడిచినా కూడా బస్సు రావడం లేదని ప్రతినిత్యం మండల కేంద్రానికి వెళ్లాలంటే నానా ఇబ్బందులు పడుతున్నామని ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుందని వారు అంటున్నారు.రాష్ట్రం మొత్తం స్త్రీలు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించినా తాము అట్టి పథకాన్ని పొందలేకపోతున్నామని రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తమకు కూడా కల్పించాలని ఆయా గ్రామాల స్త్రీలు కోరుతున్నారు.



ఆటోలో ఎక్కుతున్న మహిళలు

## అబ్బుర పరచిన అల్ఫోర్స్ గణితోత్సవ్ 2023




**నిర్మల్,డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులకు గణిత శాస్త్రంలోని విషయాలను సమగ్రంగా తెలియజేయాల్సిన అవసరం చాలా ఉందని మరియు గణిత శాస్త్రం విశిష్టత ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని పాఠశాల నిర్వహకులు స్థానిక ఆదర్శ నగర్ లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ఏర్పాటుచేసినటువంటి అల్ఫోర్స్ గణితోత్సవ్ 2022 వేడుకలకు హాజరై ప్రారంభించారు. ప్రారంభానికి ముందు వారు శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు తరగతి విషయాలతో పాటు సాంస్కృతిక అంశాల పట్ల సమగ్రమైన అవగాహన కల్పించాలని మరియు అందులో పాల్గొనేలా ప్రోత్సాహాన్ని అందించి సమాజంలో ముందంజలో నిలిపేందుకు కృషి చేయాలని చెప్పారు. ప్రత్యేకంగా ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికై మరియు సృజనాత్మకతను పెంపొందించుకోవడానికై వివిధ కళలలో పాల్గొనడం అనివార్యం అని చెప్పారు. సాంస్కృతిక అంశాల పట్ల అవగాహన ఉండడంద్వారా వివిధ పోటీ పరీక్షలలో సైతం విజయాన్ని పొందడానికై మార్గాన్ని సుగుమం చేస్తుందని గుర్తుచేశారు. అదే విధంగా భారతదేశ గణిత శాస్త్రంలో చిన్నతనం నుండే నూతన ఆవిశ్కరణలకు నాంది పలికినటువంటి మహనీయుడు శ్రీనివాస రామానుజన్ గారని గుర్తుచేస్తూ నేటికి వారు ప్రవేశపెట్టినటువంటి సూత్రాలు మరియు పలు అంశాలు పలు దేశాలలో నేటికి అనులులో ఉండడం వారి కృషికి నిదర్శనం అని చెప్పారు.రామానుజన్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని కొత్త విషయాలను కనుక్కోవాలని మరియు తల్లిదండ్రుల కీర్తిప్రతిష్టలను పెంచాలని సూచించారు. ఉత్సవాలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంట 100 గణిత నమూనాలు, ప్రదర్శించిన రామన్న తెచ్చాడన్న గణితమన్న", "రామానుజన్ దేశానికే ఆదర్శప్రాయుడు" నాటికలు ఆలోచింపజేశాయి మరియు విద్యార్థులు ఆలపించినటువంటి "సూర్యుడివో... చంద్రుడివో...", "లెక్కలు చెప్పాడు మాష్టారు లెక్కలు చూశాడు విద్యార్థి", "భలే భలే లెక్కలు" గేయాలు ఉత్సాహాన్ని నింపాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కుంటాల ప్రభుత్వ పాఠశాలలో సిపిఆర్ పై శిక్షణ కార్యక్రమం.

**కుంటాల,డిసెంబర్ 22,సూర్య మేజర్ న్యూస్**

కుంటాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో శుక్రవారం గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల వారి ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు సిపిఆర్ పై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో భాగంగా గురుకృపా కళాశాల అధ్యాపకులు గణేష్ పాఠశాల విద్యార్థులకు సిపిఆర్ చేసే విధానాన్ని వివరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గుండెపోటు మరణాలను సిపిఆర్ ద్వారా తగ్గించవచ్చు అని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రతన్ కుమార్ గారు మాట్లాడుతూ పెరిగిపోతున్న గుండె మరణాలను సిపిఆర్ ద్వారా రక్షించవచ్చునని అన్నారు.అంతేకాకుండా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన గురుకృపా కళాశాల యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు గంగాధర్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భోజన్న, ధర్మాజీ,శ్రీనివాస్,సాహెబ్ రావు, మారుతీ, నర్సయ్య,గురుకృపా ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్,పాఠశాల,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.




### కాసిపేట గని 2 పై

## బిఎంఎస్ సమావేశం

### -కార్మికుల అమూల్యమైన ఓటు కాగడ గుర్తుకు వేయాలని అభ్యర్థన

**కాసిపేట్, డిసెంబర్22, సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి కార్మికుల హక్కుల కోసం,సంస్థ పరిరక్షణ,కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని,మి అమూల్యమైన ఓటు కాగడా గుర్తుపై ఓటేసి గుర్తింపు కార్మిక సంఘంగా గెలిపించాలని గుర్రం ప్రదీప్ కుమార్ ఏరియా కార్యదర్శి,కాసిపేట2 మందమర్రి సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం ద్వార మాట్లాడుతు సింగరేణి కార్మికులకు ఆదాయ పన్ను రియంబర్స్ మెంట్ కొరకు కృషి చేస్తామని తెలిపినారు,సింగరేణి కార్మికుల స్వంత ఇంటి కళ 2గుంటల భూమీ,50 లక్షల వడ్డీ లేని రుణంతో రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన విద్యుత్తు బొగ్గు బకాయిలు 26వేల సింగరేణి పరిశ్రమకు చెందే విధంగా కృషి చేస్తామని తెలిపినారు.నూతన బొగ్గు బ్లాకుల కోసం టెండర్లలో పాల్గొని సింగరేణిలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించుటకు సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు కోల్ ఇండియా మాదిరిగా హై పవర్ కమిటీ వేతనాలు అమలుకు సింగరేణి కార్మికుల మారు పేర్ల మార్పిడి విధానం అమలు చేయుటకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఎంఎస్ నాయకులు,శ్రీనివాస్ రాజు,శంకర్,కమలాకర్,ఆనంద్ రావు,మాసాడి రవీందర్,డొనికెల రమేష్ గుర్రం ప్రదీప్ కుమార్ ఏరియా ఉపాధ్యక్షులు కార్యదర్శి సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ మందమర్రి ఏరియా తదితరులు పాల్గొన్నారు.




అమూల్యమైన ఓటు కాగడా గుర్తు వేయాలని ప్రచారం

## అన్ని మతాలకు సమాన హక్కులు, కలిపిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

### -ఎమ్మెల్యే అనిల్ జాదవ్

### -అధికారికంగా ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

**ఆదిలాబాద్, డిసెంబర్ 22 ,సూర్య మేజర్ న్యూస్,**

అన్ని మతాలకు సమాన హక్కులు, కలిపిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, అన్నారు.క్రిస్మస్ వేడుకల్లో భాగంగా శుక్రవారం ఇచ్చోడ మండలకేంద్రంలోని రాయల్ పంక్షన్ హాల్లో అధికారికంగా క్రిస్మస్ పండుగ వేడుకలు, ఘనంగా నిర్వహించారు.అందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్, క్రిస్టియన్ సమాజానికి క్రిస్మస్ పండుగ,శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవ పెద్దలు ఎమ్మెల్యేను, శాలువాతో ఘనంగా సన్మానించారు.కేక్ కట్ చేసి రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠతాత్మకంగా నిర్వహిస్తున్న క్రైస్తవుల క్రిస్టమస్ సెలబ్రేషన్ అట్టహాసంగా జరుపుకోవాలని.సూచించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా క్రైస్తవుల క్రిస్టమస్ పండుగను,మన రాష్ట్రంలో జరుపుకోవడం గర్వంగా ఉందని శాంతి సమానత్వాలకు నిస్వార్ధ సేవకు ఆదర్శం క్రైస్తవత్వం అని అన్నారు.అన్ని మతాలకు జాతులకు సమాన హక్కు అభ్యున్నతిని ఇస్తున్న ఏకాకైక రాష్ట్ర ప్రభుత్వం మన రాష్ట్రమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపిలు, రాథోడ్ సజన్ బోథ్ ప్రీతం రెడ్డి ,తుల శ్రీనివాస్, జిల్లా మైనారిటీ శాఖ జిల్లా అధికారి రమేష్ రాథోడ్,బోథ్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తదితరులు తదితరులు పాల్గొన్నారు.






## కేసులు సత్వరమే పరిష్కరించాలి

### -జైపూర్ ఏసీపీ మోహన్

**నస్పూర్, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:** అందుబాటులో ఉన్న నూతన టెక్నాలజీ సాయంతో ఎటువంటి క్లిష్టతరమైన కేసులనైనా త్వరగా పరిష్కరించేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఏసీపీ మోహన్ అన్నారు. శుక్రవారం వార్షిక తనిఖీలలో శ్రీరాంపూర్ సర్కిల్ ఆఫీస్, పోలీస్ స్టేషన్ లనీ తనిఖీ చేశారు. అధికారులతో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణ, పరిసరాలు పరిశీలించారు. రిసెప్షన్, బ్లూ కోల్ట్, క్రైమ్ టీం, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్, స్టేషన్ రైటర్ , క్రైమ్ రైటర్, ప్రాసెస్, సమన్స్, వారెంట్స్ ఆఫీసర్, సెక్షన్ ఇంచార్జ్, టెక్ టీం, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్, ఎస్ హెచ్ ఓ వర్టికల్స్ పనితీరుని సీసీటీఎన్ఎస్ , టెక్ డాటమ్ , అప్లికేషన్ల పనితీరుని తెలుసుకొని సిబ్బందికి తగు సూచనలు చేశారు. పెండింగ్ కేసుల ఫైల్స్, రికార్డులను పరిశీలించి నేరాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటు లో ఉంటూ చట్టపరిధిలోని అన్ని సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. 100 డయల్ ఫిర్యాదులపై తక్షణమే స్పందన ఉండాలని, బీట్లు, పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని అన్నారు. రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సీఐ రమేష్ బాబు, ఎస్ఐ రాజేష్ పాల్గొన్నారు.



## క్రీడలు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయి

### - నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**నిర్మల్,డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**



క్రీడలు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం ఎన్టీఆర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలను జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. అంతకుముందు విద్యార్థులతో గౌరవ వందనం స్వీకరించి జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పది జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులు హైదరబాద్, నల్గొండ, ఖమ్మం, వరంగల్, మహబూబ్ నగర్, మెదక్, రంగారెడ్డి, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల క్రీడాకారులు రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో గెలిచి జాతీయ స్థాయి లో మొదటి స్థానం లో నిలవాలని ఆకాంక్షించారు. ఆటలు పిల్లలు మానసిక ఒత్తిడిని అదిగమించడానికి ఎంతో ఉపయోగపడతాయని, మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ పోటీలు రేపటి వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సాఫ్ట్ బాల్ అండర్ 17 బాలురు, బాలికలు 10 జిల్లాల నుండి 10 టీములు వారిగా పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఇక్కడ గెలిచిన వారు రాజస్తాన్ బికనూర్ లో ఉంటుందని, ఈ పోటీలకు 400 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. తదనంతరం స్వయం గా సాఫ్ట్ బాల్ ఆడుతూ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ ఈశ్వర్, డీవైఎస్ఓ నఫియా , ఖాన్ , ఏసీజీ పద్మ, డీపీఆర్ఓ తిరుమల, జిల్లా సాఫ్ట్ బాల్, ప్రసిడెంట్ దశరదం, సెక్రెటరీ అన్నపూర్ణ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగ శ్రీనివాస రామానుజన్ జయంతి

**కౌటాల, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**



శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా కౌటా ల ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు. కేక్ కట్ చేసి విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. గణిత ఉపాధ్యాయులు సంతోష్ సార్ మరియు రాంచందర్ సార్ కు శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం మా పాఠశాలలో 3 నెలలు టీచింగ్ ప్రాక్టీస్ కోసం వచ్చి పిల్లలకు విద్య బోధించిన సాయి ప్రియ మరియు ప్రత్యూష లకు సన్మానం చేయడం జరిగింది.. ప్రధాన ఉపాధ్యాయులు నారాయణ్ సింఘ్... ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## కలెక్టర్‌కు వినతి పత్రం అందించిన ఆటో యూనియన్ సభ్యులు

**బెల్లంపల్లి, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల జిల్లా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి టౌన్ ప్రెసిడెంట్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ కట్ట రామ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆటో డ్రైవర్లకు ఇచ్చినటువంటి హామీలను గుర్తు చేస్తూ వెంటనే అమలు చేయాలని కోరారు. ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12 వేల రూపాయలు మరియు సంక్షేమ బోర్డు ఆటో నగర్ ద్వారా ఇల్లు లేని ఆటో డ్రైవర్లకు ఇండ్లు మంజూరు చేయాలన్నారు. నూతన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ కాంగ్రెస్




ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఆరు గ్యారెంటీలో భాగంగా మొదటి సంతకం మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత మహిళా బస్సు ప్రారంభం చేశాక ప్రయాణికులు ఆటోలకు గిరాకీ తక్కువై రోజుకు 300 రూపాయల సంపాదన తో ఇంటికి వెళ్లే పరిస్థితికి వచ్చాము ఇంకా కొన్ని రోజులు మహాలక్ష్మి పథకం మహిళలకు ఫ్రీ బస్సు సర్వీస్ కొనసాగితే ఆటో డ్రైవర్లు పూర్తిగా రోడ్డుమీదికి వచ్చే పరిస్థితి ఉంది ప్రతి నెల ఒక్కొక్క ఆటోకు ఫైనల్స్ ఇన్స్టాల్మెంట్ 8050 రూపాయలు కట్టలేని పరిస్థితి ఫ్రీ బస్సులు ప్రారంభమైనప్పటి నుండి ప్రతి ఆటో డ్రైవర్ మూడు వందల లోపు గిరాకి వస్తుంది వచ్చిన 300 వందల రూపాయలతో ఇంటి అద్దె కరెంటు బిల్లు పిల్లల చదువులు కుటుంబ పోషణ భారం అవుతుంది కావున ఆటో డ్రైవర్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆటోడ్రైవర్లను దృష్టిలో పెట్టుకొని మాకు తగు న్యాయం చేయాలని మహాలక్ష్మి పథకం లో కొన్ని లోటుపాట్లు సవరిస్తూ విద్యార్థులకు 60 ఏళ్ల పైబడి ఉన్న మహిళలకు వికలాంగులకు తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ ఆటో డ్రైవర్లకు జీవన వృత్తి కింద ప్రతి నెల ఒక పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అర్హత కలిగి ఉన్న ప్రతి ఆటో డ్రైవర్లకు అందించాలని విజ్ఞప్తి చేస్తున్న రానున్న రోజుల్లో ఆటో డ్రైవర్ కు ఇందిరమ్మ బీమా పథకం అమల్లోకి తీసుకొచ్చి అనారోగ్యంతో గాని యాక్సిడెంట్ తో గాని మరణించిన ఆటో డ్రైవర్ కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఇందిరమ్మ బీమా పథకం కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మీ సేవ నిర్వాహకుడిపై ఫిర్యాదు

### -అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణ

**పెంబి, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**




పెంబి మండల కేంద్రంలో మీ సేవా నిర్వహిస్తు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా దరఖాస్తులపై అదనంగా డబ్బులు వసూలు చేస్తున్న మీ సేవా నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ లక్ష్మణ్‌కు శుక్రవారం బాధితుడు ఫిర్యాదు చేశారు. కుల ధ్రువీకరణ పత్రం కొరకు దరఖాస్తు చేయగా ప్రభుత్వం నిబంధనల ప్రకారం రూ.45 ఉండగా మీ నిర్వాహకుడు 80 రూపాయలు అడిగినట్లు బాధితుడు తెలిపారు. కాగా గతంలో కూడా ఇదే మీ సేవా నిర్వాహకుడుపై ఇదే తరహా ఆరోపణలు పలు మార్లు వచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని పలువురు బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్న బీజేపీ సర్కార్

## -కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్

**లక్షెట్టిపేట, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**



కేంద్రంలోని బీజేపీ సర్కార్ ప్రతిపక్షాల గొంతు నొక్కి పాలన సాగిస్తుందని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఉత్కూర్ చౌరస్తా వద్దగల అంబేద్కర్ విగ్రహం ముందు 141 మంది విపక్ష ఎంపీల సస్పెన్షన్ను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ప్రతిపక్ష సస్పెన్షన్ ఎత్తివేయాలి' అని రాసి ఉన్న ప్లకార్డులు ప్రదర్శించారు. బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. చట్టబద్ధమైన డిమాండ్ చేసినందుకు కేంద్రప్రభుత్వం ప్రజాస్వామ్యం గొంతు నొక్కుతోందని ఆరోపించారు. గతంలో ఎప్పుడూ కూడా ఇంతమంది ఎంపీలపై సస్పెన్షన్ వేటు వేయలేదన్నారు. అది కూడా సహేతుకమైన, చట్టబద్ధమైన డిమాండ్ చేసిన ప్రతిపక్ష ఎంపీలపై ఇలా వేటు వేయడం శోచనీయమన్నారు. లోక్సభలో భద్రతా వైఫల్యంపై కేంద్ర హోంశాఖ మంత్రి ప్రకటన చేయాలని మాత్రమే ఎంపీలు అడిగినట్లు చెప్పారు. అయితే ఎంపీల అభ్యర్థనపై ప్రభుత్వం వ్యవహరించిన అహంకారాన్ని చెప్పటానికి పదాలు లేవని తెలిపారు. భారతదేశ ప్రజాస్వామిక దేశంలో ఇలాంటి ఘోరమైన రోజు ఎన్నడు జరగలేదు. ప్రజాస్వామ్యోక్యంగా ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధి పార్లమెంట్ సభ్యులను అకారణంగా దేశ భద్రత పార్లమెంట్ పై దాడిని గురించి ప్రశ్నించినందుకు సస్పెండ్ చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించకుండా ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తుందన్నారు. నియంతృత్వ బీజేపీ ప్రభుత్వాన్ని గద్ద దించె వరకు అందరం ఏకతాటిపై పోరాటం చేయాలన్నారు. మోడీ, బీజెపి దేశంలో రాక్షస పాలన సాగిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో భారత దేశ హిట్లర్ అయినా మోడీని ప్రజలు చీ కొట్టి, బుద్ధి చెప్పె రోజులు ముందు ఉన్నయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎండి ఆరిఫ్, యూత్ అధ్యక్షుడు రందేని చిన్న వెంకటేష్, మాజీ ఎంపీటీసీ మడిపెల్లి స్వామి, హాజీ, బొప్పు సుమన్, ముకరంజ, వెంకన్న, మసాలా సతీష్, రంజిత్ సింగ్, రాజు, ఆయిల్ల విజయ్, వెన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలి

## -అడిషనల్ డీఆర్డీవో శ్రీనివాస్

**లక్షెట్టిపేట, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**



గ్రామాల్లో స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలని అడిషనల్ డీఆర్ డీవో శ్రీనివాస్ ఐకేపీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని ఐకేపీ ఆఫీస్ లో జన్నారం, దండేపల్లి, హాజీపూర్ లక్షెట్టిపేట మండలాల గ్రామ సంఘ సహాయకులు, కమ్యూనిటీ కో ఆర్డినేటర్ లకు రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. 2023-24 సం. రానికి గాను స్వయం సహాయక సంఘాలకు ఇప్పించల్సిన రుణాలను సకాలంలో ఇప్పించి, వారి ఆర్థిక ప్రగతికి తోడ్పాటు అందించాలన్నారు. సామాజికంగా అన్ని రంగాలలో ముందు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల అన్నీ లావాదేవీలు పారదర్శకంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో డీపీఎం సంజీవ్ కుమార్, ఫైనాన్స్ డీపీఎం రమేష్, శ్రీనిధి రీజినల్ మేనేజర్ వెంకటరమణ, జిల్లా సమాఖ్య కోశాధికారి అల్లంల అనిత, ఏపీఎం లక్ష్మీ, శ్రీనివాస్ గౌడ్, భుచన్న, సీసీలు లచ్చన్న, సురేందర్, వసంత, కొమురవెల్లి అశోక్ నాయక్, సుమలత, రాజమణి, సురేందర్, కృపవర్ణ, సువర్ణ, అకౌంటెంట్ వెంకటేశ్ తో పాటు 150 మంది గ్రామ సంఘ సహాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా గణిత దినోత్సవ సంబరాలు

**సోన్, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**



నిర్మల్ లో గల వశిష్ట ఉన్నత పాఠశాల ఆదర్శ్ నగర్ యందు శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని మ్యాథ్స్ డే ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణితంలో తమకున్న మేధస్సుతో వివిధ ప్రదర్శనలు ప్రదర్శించారు. అనంతరం వశిష్ట విద్యాసంస్థల చైర్మన్ గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ 20 వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరని, చిన్న వయసులోనే గణితం పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ కనపరిచేవాడన్నారు. శ్రీనివాస రామానుజన్ ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దేవిదాస్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గడ్డం వెంకటస్వామి తొమ్మిదవ వర్ధంతి

**బెల్లంపల్లి, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**



మాజి కేంద్ర మంత్రి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి ప్రజల శ్రేయస్సు కోసం అభివృద్ధి కోసం అలుపెరగకుండా పోరాటం చేసిన యోధులు స్వర్గీయ గడ్డం వెంకటస్వామి కి బెల్లంపల్లి ఏఎంసి నందు ఉన్న కాక విగ్రహానికి పూలమాల వేసిన నివాళులు అర్పించిన, మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతారీ స్వామి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఈ కార్యక్రమంలో చిన్న రాజం, జిల్లా జనరల్ సెక్రెటరీ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంఘ విద్రోహక శక్తులకు సహకరించ వద్దు

## - చెన్నూర్ రూరల్ సీఐ విద్యాసాగర్

**వేమనపల్లి, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**

సంఘవిద్రోహశక్తులకు సహకరించవద్దని చెన్నూర్ రూరల్ సీఐ విద్యాసాగర్ అన్నారు. శుక్రవారం మావోయిస్టు పార్టీ భారత్ బంద్ ప్రకటించిన నేపథ్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజారాం గ్రామంలో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించి ఇళ్లను సోదాలు చేశారు. సరైన వాహనాల పత్రాలు లేని 15 బైక్ లను సిజ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని, ప్రజల రక్షణ, ప్రజలకు భద్రత భావం సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో ప్రజలందరి భాగస్వామ్యంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సీసీ కెమెరాలు ఉన్నచోట ఎలాంటి నేరం చేయడానికి అయినా భయపడతారని, సీసీ కెమెరాలు 24 గంటలు నిరంతరం రక్షణగా ఉంటాయని తెలిపారు. నేరా నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని కావున ప్రజలందరూ సహకరించి సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. ప్రతిదీ సీసీ కెమెరా లో నిక్షిప్తమై ఉండడం వలన ఏదైనా నేరం జరిగినప్పుడు నిజా నిజాలను గుర్తించడానికి మరియు నిందితులను గుర్తించడం సులభం అవుతుందని అన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు ఇల్లు అద్దెకొరకు మీ దగ్గరకు వస్తే వారి పూర్తి వివరాలు అడిగి వారి వద్ద నుండి ఆధార్ కార్డ్ తీసుకోవాలి ఏమైనా అనుమానం వస్తే పోలీసులకు సమాచారం అందించాలి. ప్రజల రక్షణ, ప్రజలకు పోలీసులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారు అనే భరోసా నమ్మకం కలిగించే కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం లో భాగంగానే కమ్యూనిటీ కాంటాక్ట్ పోలీసింగ్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దీనికి ప్రజలు సహకరించాలని కోరారు. ఎవరైనా కొత్తవారు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే పోలీస్ లేదా డయల్ 100 కు గాని స్థానిక పోలీస్ అధికారులకు ఫోన్ చేసిన వెంటనే చర్యలు చేపడతామన్నారు. తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు. కోటపల్లి ఎస్ఐ సురేష్, స్పెషల్ పార్టీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను కాలరాచిన సంఘాలను తరిమేయండి

**- హెచ్ఎంఎస్ మందమర్రి ఏరియా ఉపాధ్యక్షులు పార్వతి రాజిరెడ్డి**

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**



సిరి సంపదలతో తులతూగిన శిరుల తల్లి సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసి కార్మికుల హక్కులను కుదవబెడుతున్న కార్మిక సంఘాలను ఈ నెల 27న జరగబోయే గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికల్లో చిత్తుచిత్తుగా కార్మికులు ఓడించాలని నిరంతరం కార్మిక హక్కుల కోసం కార్మికుల మీద జరుగుతున్న వేధింపులకు వ్యతిరేకంగా పోరాడుతున్న హెచ్ఎంఎస్‌ను గెలిపించాలని మందమర్రి ఏరియా ఉపాధ్యక్షులు పార్వతి రాజిరెడ్డి పిలుపునిచ్చారు శుక్రవారం మందమర్రి ఏరియా ఆర్కె సి హెచ్ పి వద్ద జరిగిన గేట్ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ సింగరేణి ఎన్నికలు కార్మికుల ప్రయోజనాల కంటే కార్మిక సంఘాల నాయకులకు ఉపయోగపడ్డాయని ఓట్లేసిన పాపానికి కార్మికులు బానిసత్వంలోకి నెట్టివేయబడ్డారని పోరాడే సంఘం అని చెప్పుకునే కమ్యూనిస్టు అనుబంధ కార్మిక సంఘం ఏఐటీయూసీ యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరించి అనేక పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న హక్కులను యాజమాన్యం దగ్గర తాకట్టు పెట్టి పైరవీలకు పాటుపడుతూ లక్షల రూపాయలు కార్మికుల శ్రమను దోచుకుంటున్నదని చెప్పేది మాత్రం నీతి సూత్రాలని గతంలో కార్మికుల హక్కుల సాధనలో ఏఐటీయూసీకి నిస్వార్థ సేవలు అందించిన నాయకులు కనుమరుగయి దళారుల చేతుల్లో ఏఐటియుసి నాయకత్వం చేరిపోయిందని అందువల్లనే కార్మికులకు ఇంతటి దుర్మార్గమైన అన్యాయాలు జరిగాయని ఆ తర్వాత గెలిచిన కార్మిక సంఘం ఐఎన్టియుసి కూడా తాను ఏమి తక్కువ కాదన్నట్లు నమ్మి ఓట్లు వేసిన పాపానికి ఏరియా కో దళారిని నియమించుకొని ఈ అవకాశం మళ్ళీ వస్తదో రాదో అని వసూల్ రాజాలను ఏర్పాటు చేసుకొని కోట్ల రూపాయలు లంచాల రూపంలో కొల్లగొట్టడం వల్లనే మరోసారి ఆ యూనియన్ కు అవకాశం రాకుండా పోయిందని తెలంగాణ ఉద్యమం పేరుతో తెరపైకి వచ్చిన టీబీజీకేఎస్ ఆకలిగొన్న పులుల వలె కార్మికుల మీద బడి ఫ్రీ మాస్టర్లు పొందుతూ కార్మిక హక్కులకు ఏమాత్రం ప్రాధాన్యతనివ్వకుండా చిన్నాచితక నాయకుడు కూడా తీవ్రమైన అవినీతికి పాల్పడడంతో ఈరోజు ఆ సంఘానికి కనీసం కార్మికుల్లో ఆదరణ కలువై టిఆర్ఎస్ బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎన్నో సంవత్సరాల నుండి సింగరేణి ఎన్నికలను జరపకుండా అడ్డుకున్నదని ఏ ఫలితం కోసమైతే సింగరేణి గుర్తింపు సంఘాల ఎన్నికలను బిఆర్ఎస్ ప్రభుత్వం వాయిదా వేస్తూ వచ్చిందో అదే ప్రమాదం మొన్న అసెంబ్లీ ఎన్నికలలో ఎదురవడం టిఆర్ఎస్ ప్రభుత్వానికి గుణపాఠంగా మారిందని ఆయన అన్నారు ఇప్పటికైనా సింగరేణిలో ఉద్యోగ అవకాశాలు దక్కాలంటే నిరుద్యోగులకు ఉపాధి కలగాలంటే భూగర్భ గనులు ప్రారంభం కావాల్సిన అవసరం ఉందని సంపాదన కోసం సంఘాలుగా చలామణి అవుతున్న ఇలాంటి ఏఐటీయూసీ ఐఎన్టీయూసీ టీబీజీకేఎస్ లాంటి సంఘాల వల్ల కార్మిక వర్గ ప్రయోజనాలు ఉండవని కార్మిక హక్కుల కోసం ఓడిన గెలిచిన నిరంతరం నిజాయితీగా పోరాడుతున్న హెచ్ఎంఎస్ ను కార్మికులు ఈ నెల 27న జరిగే ఎన్నికలలో తరాజు గుర్తుకు ఓటు వేసి గెలిపించాల్సిన అవసరం అనివార్యమని ఆయన అన్నారు గెలిస్తే సింగరేణిలో జరిగిన అన్ని రకాల అవినీతిపైన విచారణలు జరిపి కార్మికుల సొమ్మును దోచుకున్న నాయకుల భరతం పడుతుందని కార్మికులకు న్యాయంగా రావలసిన హక్కుల కోసం నూతన గనుల కోసం ఇన్కమ్ టాక్స్ రద్దు కోసం అలవెన్స్ ల మీద టాక్స్ వేయడం లాంటి నిరంకుశ విధానాలను అడ్డుకుంటుందని సొంతింటి కలను నెరవేర్చడం కోసం పాటుపడుతుందని ఆయన కార్మికులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు నీరటి రాజన్న హెచ్ఎంఎస్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వెల్ది సుదర్శన్ సెంట్రల్ కమిటీ కార్యదర్శి ఎర్ర శ్రీనివాసరెడ్డి ఏరియా కార్యదర్శి నవీన్ కుమార్ అసిస్టెంట్ కార్యదర్శి ముఖేష్ అంజయ్య జైపాల్ సింగ్ దుర్గం లక్ష్మణ్, సురేందర్ పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

**లక్షెట్టిపేట, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**




లిటిల్ స్టార్ గ్రామర్ స్కూల్లో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సంతపురి కిషోర్ మాట్లాడుతూ, 2012 ఫిబ్రవరి 26 న మద్రాస్ విశ్వవిద్యాలయంలో జరిగిన రామానుజన్ 125వ జయంతి వేడుకల్లో పాల్గొన్న అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ రామానుజన్ పుట్టినరోజును జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించారు. అప్పటినుండి దేశవ్యాప్తంగా ప్రతి ఏటా డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. గణితం అన్ని శాస్త్రాలకు తల్లి వంటిది. గణిత శాస్త్రం లేకుండా ఈనాడు ప్రపంచం ఏ రంగాలలోనూ ముందంజ వేయలేదు. దైనందిన సమస్యల పరిష్కారానికి గణితం ఎంతో ఉపయోగపడుతుంది. శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎక్కడ ఏ పరిశోధనలకు అయినా గణితమే ప్రాతినిధ్యం వహిస్తుంది అని గణిత దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన గణిత ప్రకల్పాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు హమీద్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, పోషకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్ ను తనిఖీ చేసిన ఏసీపీ

**మందమర్రి టౌన్, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**




బెల్లంపల్లి సబ్ డివిజన్‌లోని మందమర్రి పోలీస్ స్టేషన్‌ను బెల్లంపల్లి ఏసీపీ సదయ్య తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను ఎస్ఐ ఏసిపి కి వివరించారు. అనంతరం అక్కడి సిబ్బందికి పలు సూచనలు చేస్తూ ప్రతిరోజు పోలీస్ స్టేషను పరిశుభ్రంగా ఉంచాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదిదారులతో మర్యాదపుర్యకంగా వుంటూ వారి సమస్యలను ఓపికతో విని వాటిని పరిష్కరించాలని, ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఎటువంటి క్లిష్టమైన నేరాలు అయినా నూతన టెక్నాలజీని ఉపయోగించి కేసులను చేధించడంలో పోలీసులు ముందుండాలని అన్నారు. అదేవిధంగా పాత నెరగాళ్లపై నిఘా ఉంచాలని, 100 డయల్ ఫిర్యాదుల పట్ల వేగవంతమైన స్పందన ఇస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో బీట్లు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణ చెయ్యాలని అన్నారు అలాగే రోజు వారి వాహన తనిఖీలు చేస్తూ, నంబర్ ప్లేట్స్ సరిగ్గా లేని వాహనాల మీద నిఘా పెట్టాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చెప్పటాలని, డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్ చేసే వారి పట్ల కఠినంగా వ్యవరించాలని. రోడ్డు భద్రత నియమలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలతోపాటు యువతను అప్రమత్తం చేయాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మహిళలపై అఘాత్యాలు చేసే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. పోలీసులంటే ప్రజల్లో గౌరవం పెరిగేలా ప్రతి ఒక్కరూ ప్రవర్తించాలన్నారుఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, ఎస్సై చంద్రకుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి చదరంగం పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థిని

**లక్షెట్టిపేట, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**



పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లాలోని కేరళ మోడల్ హై స్కూల్ కృష్ణ కాలనీలో నిర్వహించినటువంటి 67వ రాష్ట్ర స్థాయి అండర్ 14,17 బాల బాలికల చదరంగం పోటీలలో లక్సెట్టిపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని డి .శ్రీహర్షిని రాష్ట్రస్థాయి చదరంగం పోటీలలో పాల్గొని రెండవ బహుమతి సాధించి జాతీయ స్థాయి చదరంగం పోటీలకి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఎం.లలిత కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ హర్షిని ఈ నెల 26 నుండి తమిళనాడులో జరిగే జాతీయస్థాయి .చదరంగం పోటీలలో పాల్గొననున్నట్లు పిడిపిఈటి మల్లిక .మమత తెలిపారు. విద్యార్థినిని పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించి. అభినందించారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ మహేశ్వరరావు, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ మౌనిక,రజిత దేవి, స్వరూప ఉపాధ్యాయ బృందం పాల్గొని శ్రీ హర్షిని ని అభినందించడం జరిగింది. అంతేకాకుండా శ్రీ హర్షిని మంచిర్యాల జిల్లా ఎస్ఎఫ్‌జీ కార్యదర్శి పరిమళ, గురుకులాల కార్యదర్శి డాక్టర్ నవీన్ నికోలస్, అదిలాబాద్ జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ స్వరూప రాణి, స్పోర్ట్స్. డాక్టర్ రామ లక్ష్మణ్. కోచ్ జ్యోష్న శివకృష్ణ అభినందించారు.

## దివ్యాంగుల సమస్యలపై మంత్రి సీతక్కకు వినతి పత్రం

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**



దివ్యాంగుల చైతన్య వేదిక ఆధ్వర్యంలో హైదరాబాదులో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్కని కలిసి రాష్ట్రంలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యల మీద ఆమె నివాసంలో కలిసి వినతి పత్రం అందించడం జరిగింది, దివ్యాంగుల రోస్టర్ పాయింట్లను 10 లోపు తగ్గించాలని రాష్ట్రంలో ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని అర్హులైన దివ్యాంగులందరికీ లోన్లు మంజూరు చేయాలని ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు నిర్మించుకునే దివ్యాంగులకు ఆరు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయాలని అర్హులైన దివ్యాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని ఉచిత కార్పొరేట్ వైద్యం అందించేందుకు 10 లక్షల వరకు హెల్త్ కార్డు అందించాలని తదితరు 23 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దివ్యాంగుల చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు మెడపట్ల సతీష్ జాతీయ అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు రమణి నరేష్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సివిల్ కాంట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**మందమర్రి, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**




మందమర్రి సింగరేణి సివిల్ కాంట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు స్టీరింగ్ కమిటీ శుక్రవారం ప్రకటించింది. ఈ మేరకు సివిల్ కాంట్రాక్ట్ అధ్యక్షులుగా బర్ల నాగ మల్లేష్, ఉపాధ్యక్షులుగా గుంటి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా బర్ల చంద్రశేఖర్,కోశాదికారిగా సిహెచ్ శ్రీనివాస్ ఏకగ్రీవం ఎన్నికయ్యారు. స్టీరింగ్ కమిటీ డిసెంబర్ 15 న ప్రకటించినా నోటిఫికేషన్ షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 18,19 తారికులలో పోటీ చేయుటకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డిసెంబర్ 20న ఉపసంహరణ, డిసెంబర్ 22 న ఎలక్షన్స్ నిర్వహించడానికి స్టీరింగ్ కమిటీ ప్రకటించింది. అన్నీ పదవులకు గాను సింగిల్ నామినేశన్ వచ్చినందున ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని స్టీరింగ్ కమిటీ ప్రకటించింది. ఈ మేరకు విజేతలకు ధృవీకరణ పత్రాలు శుక్రవారం ఉదయం సింగరేణి సివిల్ కాంట్రాక్టర్ ఓనర్స్ అసోసియేన్ కార్యాలయంలో అందజేయడం జరిగింది. నూతనంగా ఎన్నికైన సభ్యులకు తోటి కాంట్రాక్టర్స్ అభినందనలు తెలియజేశారు, నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో మమ్మల్ని ఏకగ్రీవంగా గెలిపించినందుకు సభ్యులకు కృత్జతలు తెలియజేశారు, ఈ కార్యక్రమానికి 11వ డివిజన్లో అధ్యక్షుడు కనుకుల మొండయ్య, ఆర్ జీవన్ అధ్యక్షుడు టి రాజలింగు, ప్రధాన కార్యదర్శి ఎ.రామ్ రెడ్డి, కోశాధికారి ఎ రాజమౌళి, ఉపాధ్యక్షుడు కురుమ శ్రీనివాస్, శ్రీరాంపూర్ గౌరవ అధ్యక్షుడు బొడ్డయ్య, బెల్లంపల్లి అధ్యక్షుడు గోపికృష్ణ, ఆర్జి 3 నుండి ఎన్ శంకర్, ఎన్ సమ్మయ్య, ఎన్నికలు నిర్వహించిన స్టీరింగ్ కమిటీ సభ్యులు పి రాజమల్లు, పోతుల పరంధం కుమార్, గోమాస వెంకటేష్, బర్ల రాజ్ కుమార్, మేరుగు దత్తాత్రి పాల్గొన్నారు.

## ఐఎన్‌టీయూసీపై దుష్ప్రచారం మానుకోవాలి

### - కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు కలవేన శ్యామ్

**శ్రీరాంపూర్, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు కలవేన శ్యామ్, ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు శంకర్‌రావు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలవేన శ్యామ్ మాట్లాడుతూ సింగరేణిలో ప్రైవేటీకరణకు ఆజ్యంబోసిందే ఏఐటియుసి అని వాళ్ళే ఇప్పుడు సింగరేణి ప్రైవేటుపరం కావద్దంటే ఏఐటీయూసీని గెలిపించండి అని కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారని సింగరేణి లో ప్రైవేటీకరణను అడ్డుకుంటామనే చెప్పే ఎఐటియుసి నాయకులు దేశంలో గల వివిధ గనులలో జరిగిన ప్రైవేటీకరణను ఎందుకు అడ్డుకోలేక పోయారో చెప్పాలని, అధికారం




ఎక్కడుంటే అక్కడ చేరే ఎర్రజెండాల నాయకులు 17 సంవత్సరాలుగా గుర్తింపు సంఘంగ గాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలో గాని లేని కాంగ్రెస్, ఐఎన్టీయూసీలను విమర్శించడమే పనిగా పెట్టుకున్న ఎఐటియూసి నాయకులు మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో మాతో పొత్తు ఎందుకు కలిశారని దానికి కార్మిక వర్గానికి సమాధానం చెప్పాలని అన్నారు. ఎఐటియుసి లోకి నాయకులు చేరితే పునీతులు ఐఎన్టియుసి లో చేరితే చెడవాళ్లు ఎలా అవుతారో అని చెప్పాలని, సంగం పై అనవసరపు దుష్ప్రచారాలు చేస్తే భౌతికదాడులకు కూడా వెనుకాడబోమని అన్నారు. బ్రాంచి ఉపాధ్యక్షుడు శంకర్ రావు మాట్లాడుతూ ఐఎన్టియుసి ఆరు గ్యారంటీలతో ఎన్నికలకు వెళ్తుందని గెలిపిస్తే కార్మికుల సొంత ఇంటి కల, పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ రద్దు, నూతన భూగర్భ గనులు తీసుకురావటానికి కృషి చేస్తామని, మహిళా కార్మికులకు వాష్ రూమ్స్ ఏర్పాటు చెపిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అండ గల ఐఎన్టియుసి సంఘా గెలిపిస్తే కార్మికులకు సత్వర ప్రయోజనాలు చేకూరేందుకు ఆస్కారము ఉంటుందిఅని అందుకు గుర్తింపు సంఘం ఎన్నికలో గడియారం గుర్తుకి ఓటు వేసి ఐఎన్టియుసినీ బారి మెజారిటీతో గెలిపించాలి అని కోరారు. ఇటీవలే టీజీబీజీకేఎస్ నుండి ఐఎన్టియుసి లో చేరిన సురేందర్ రెడ్డి పట్ల పలువురు ఐఎన్టియుసి కార్యకర్తలు ఆందోళన చేయడం కార్యక్రమంలో కొసమెరుపు.ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యూ సి జాతీయ సమితి సభ్యులు భీమ్రావు కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శులు గరిగే స్వామి, ఐరెడ్డి తిరుపతిరెడ్డి, మైనింగ్ స్టాఫ్ సెంట్రల్ ఇన్చార్జ్ తిరుపతి రాజు, కేంద్ర నాయకులు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, ఐ ఎన్ టి యూ సి జిల్లా ప్రధాన కార్యదర్శి బీమ్ రవి,కేంద్ర కార్యదర్శులు సమ్ము రాజయ్య, కాల్వ శ్రీనివాస్, మోతె రాఘవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నర్సింగ్ ,ఏరియా కార్యదర్శులు కొలిపాక సమ్మయ్య, అన్రెడ్డి సమ్మిరెడ్డి, మనోజ్, వెంగల కుమారస్వామి, వీరమల్లు, పెట్టెం శ్రీనివాస్, సుధాకర్, వెంకటస్వామి,గోపాల్ రెడ్డి, లతీఫ్, రమేష్, రామస్వామి, పిన్నింటి మల్లారెడ్డి, పెద్దిరాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

## సర్కారు సంఘాలతో కార్మికులకు న్యాయం జరుగదు

### -ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసఫ్ ఖాన్

**శ్రీరాంపూర్, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్:**




శ్రీరాంపూర్ నస్పూర్ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసఫ్ ఖాన్ ,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతరామయ్య మాట్లాడుతూ, సింగరేణిలో ఎన్నికలు వాయిదా వేయాలని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు లో కేసు వేసినదని దానిని హైకోర్టు డిస్మిస్ చేయడం ప్రభుత్వానికి, సింగరేణి యాజమాన్యాని కి చెంప పెట్టు లాంటిది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నేడు అధికారంలోకి రాగానే గనుల పైన ఐఎన్టియూసి నాయకులు కనిపిస్తున్నారని, ఎఐటియూసి అధికారంలో లేకపోయినా నిత్యం కార్మికుల పక్షాన నిలిచి పోరాటాలు చేశామని, కార్మికుల సమస్యలు పరిష్కారానికి కృషి చేశామని తెలిపారు. సర్కార్ సంఘాల ద్వార కార్మికుల హక్కులు హరించుకపోతాయని ,గత ప్రభుత్వ హయాంలో సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగి సంస్థ నిధులు దుర్వినియోగం జరిగిందని, అందుకే కార్మికులు మార్పు కోరుకుంటున్నారు. ఈ అవినీతి బురద, యాజమాన్యానికి తొత్తులుగా ఉండే నాయకులను ఏఐటియూసీ లోకి ఆహ్వానిచ్చబోమని అన్నారు. సంపద శృష్టించే వారికే పలితాలు దక్కాలని, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, కార్మికులకు శాశ్వత నివాసము,అలవెన్సుల మీద ఇన్కమ్ టాక్స్ రద్దు చెపిస్తామని తెలిపారు. గుర్తింపు సంఘం ఎన్నికలలో ఏఐటీయుసి అధిక మెజారిటీతో గెల్పించాలి అని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ప్రధాన కార్యదర్శి కె. వీరభద్రయ్య, కేంద్ర కార్యదర్శి అక్బర్ శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కె బాజీ సైదా, ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, రాచర్ల చంద్రమోహ న్, సంపత్, వేణు మాధవ్, బీర రవీందర్, అఫ్రోజ్ ఖాన్, రమే ష్, ఆకుల లక్ష్మణ్, రాంచందర్, అశోక్, భీమయ్య పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటస్వామి 9వ వర్ధంతి వేడుకలు

**మందమర్రి టౌన్, 22 డిసెంబర్, సూర్య మేజర్ న్యూస్.**

స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి వెంకటస్వామి 9వ వర్ధంతిని పురస్కరించుకుని మందమర్రి పట్టణంలోని సింగరేణి మైదానంలోని మనో వికాస్ పాఠశాలలో పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాక వెంకట స్వామి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి విద్యార్థులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ పుల్లూరు లక్ష్మణ్ లు మాట్లాడుతూ మొట్టమొదట తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న సందర్భంలో పోలీస్ బుల్లెట్ గాయాన్ని లెక్కచేయకుండా తెలంగాణ కోసం పోరాడిన గొప్ప నాయకుడు వెంకట స్వామి అని అన్నారు. హైదరాబాదులో ఇల్లు లేని వారికి ఎనభై వేలతో పాటు ఇల్లు ఇప్పించారని, సింగరేణి సంస్థ నష్టాల్లోకి వెళ్ళిన నేపథ్యంలో వందల కోట్లు ఇప్పించి సింగరేణి సంస్థను కాపాడిన గొప్ప నాయకుడు వెంకటస్వామి అని అన్నారు. పదవి విరమణ పొందిన సింగరేణి కార్మికులు వారి జీవితాలకు ఇబ్బంది



కలగకుండా పెన్షన్ స్కీము ఇప్పించిన ఘనత వెంకటస్వామిదని ఎల్లప్పుడూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్న గొప్ప నాయకుడని, ప్రతి ఒక్కరూ కాక వెంకట స్వామి ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నేరువట్ల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి మండ భాస్కర్, దేవి భూమయ్య, పైడిమల నర్సింగ్, బుర్ర ఆంజనేయులు, బూడిదశంకర్, తుంగ పిండి రాజేష్, ఎండి సుకూర్, కనకం రాజు, మహంత్ అర్జున్, సట్లసంతోష్, దుర్గం ప్రభాకర్, రాయబారపు కిరణ్, ఎర్ర రాజు, మహిళా నాయకురాలు నుగురి రాధా, పోచంపల్లి లక్ష్మి, స్వరూప, స్రవంతి, కళా, అల్లం శంకర్, మంకు రమేష్, నామిని ముత్తయ్య, పాషా, శేఖర్, నరసింహ, చేగుంట శంకరయ్య, కాసర్ల శ్రీనివాస్, గుడ్ల శ్రీనివాస్, సదానందం, పోలు శ్రీనివాస్, గడ్డం శీను, అందుగుల లక్ష్మణ్, మల్లయ్య, సజ్జు, విజయ్, వీరయ్య, మాయ తిరుపతి, రామన్న, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మరుగుదొడ్లు దొడ్ల నిర్మాణానికి అనుమతి ఇవ్వాలి

### -అటవీశాఖ కార్యాలయం వద్ద విద్యార్థుల ఆందోళన



**నేరడిగొండ డిసెంబర్ 22 సూర్య మేజర్ న్యూస్,**

మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఇంటర్మీడియట్ బోర్డ్ ద్వారా మూత్ర శాల మరుగుదొడ్లు నిర్మాణానికి మంజూరైన 9.20 లక్షల నిధులతో కలశాల ఆవరణలో ఇటీవల ఎమ్మెల్యే అనిల్ జాదవ్,నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.కొనసాగుతున్న నిర్మాణ పనులకు అటవీశాఖ అధికారులు, పనులను నిలిపివేశారు.అది అటవీశాఖ కు సంబంధించిన స్థలమని పనులు చేపట్టకూడదని సూచించారు.పనులను ఆపివేయాడాన్ని నిరసిస్తూ శుక్రవారం విద్యార్థులు, స్థానిక అటవీశాఖ రేంజ్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. వెంటనే నిర్మాణ పనులకు అనుమతి ఇవ్వాలని,డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కలశాల ప్రిన్సిపాల్ శబాన తరన్నుమ్ మాట్లాడుతూ గతంలో దాదాపు 22 సంవత్సరాల క్రితం 2 ఎకరాల 18 గుంటల ఆర్ ఈఫ్ ఆర్ భూమిని కలశాల నిర్మాణం కోసం,కేటాయించారని దానికి సంబంధించిన భూ పత్రాలు కూడా మాదగ్గర ఉన్నాయన్నారు.గతంలో కూడా కళాశాలకు అదనపు గదులు మంజూరు, కాగా అప్పుడు కూడా అటవీశాఖ అధికారుల,వల్ల అవి కట్టాలేక పోయామన్నారు. ఇప్పుడు కూడా మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేశారని అన్నారు. విద్యార్థుల సౌకర్యాల దృశ్య మరుగుదొడ్ల నిర్మాణ పనులకు ఆటంకం కలగకుండా చూడాలని వారు కోరారు. లేనిపక్షంలో కళాశాల విద్యార్థులతో కలిసి జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున ఆందోళన, చేపడుతామని హెచ్చరించారు.కలశాలకు కేటాయించిన భూమిని చూపించాలని, పట్టుబట్టారు.మరుగుదొడ్లు నిర్మాణ పనులకు వెంటనే అనుమతి ఇవ్వాలని, విద్యార్థులు, అధ్యాపకులు కల్సి డిప్యూటీ రేంజ్ అధికారి ఆర్ సవిత కు వినతిపత్రాన్ని అందజేసారు. ఇట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాసర మున్నూరుకాపు వసతి గృహం,నిత్యాన్నధాన సత్రం స్థలం కొనుగోలుకు దాతల విరాళాలు

**కుబీర్,డిసెంబర్ 22,సూర్య మేజర్ న్యూస్**

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి మాత మందిరం అతి సమీపంలో మున్నూరుకాపు వసతి గృహం, నిత్యాన్నదాన సత్రం కొరకు స్థలం కొనుగోలుకు విరాళాల సేకరణ ముధోల్ నియోజకవర్గ మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు రోళ్ళ రమేశ్, ముధోల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల కుల పెద్దల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.శుక్రవారం కుబీర్ మండలం చోండి గ్రామ మున్నూరుకాపు సంఘం తరపున 51,000 రూపాయలను మున్నూరు కాపు వసతి గృహం మరియు నిత్య అన్నదాన సత్రం కొరకు విరాళంగా అందించారు.ఈ కార్యక్రమంలో ముధోల్ నియోజకవర్గం మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు రోళ్ళ రమేశ్,తాలూకా మున్నూరుకాపు సంఘం కార్యవర్గ సభ్యులు చిమ్మన్ పోశెట్టి,పుప్పాల పీరాజీ, ఏకండే ధర్మరాజు,కుబీర్ మండల సంఘం అధ్యక్షులు సిద్ధంవార్ వివేకానంద్,మాజీ పిఎసిఎస్ చైర్మన్ దాసరి రాందాస్,చోండి గ్రామ సంఘం అధ్యక్షులు సాయిలు,ఉపాధ్యక్షులు డి. సాయినాథ్,కోశాధికారి దరపెల్లి మధుసూదన్,సంఘం సభ్యులు డి.సాయినాథ్, టి.సురేష్, డి.సంతోష్, బి.గంగారాం, ఎ.వెంకటేష్, పి.దత్తురామ్,డి.లింగన్న,సత్యనారాయణ,బి.మధు,డి.గజేందర్, పి.శివయ్య,ఎన్.లింగన్న,ఆర్.రాములు,డి.రాజేశ్వర్,ఎం. రాజన్న,యు.సాయిలు,పి.ముత్యం,ఎ.రతన్, దేవిదాస్, కుల పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఖర్చుల పై రాజకీయపార్టీల నాయకులతో సమావేశం

**నిర్మల్ ప్రతినిధి,డిసెంబర్22,సూర్య మేజర్ న్యూస్**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2024 లోక్ సభ కు సార్వత్రిక ఎన్నికల కోసం ఎన్నికల ఖర్చుల గురించి శుక్రవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో రాజకీయ పార్టీలు వినియోగించే వస్తువుల ధరలు ప్రస్తుత మార్కెట్ విలువను పరిగణలోకి తీసుకొని వివిధ వస్తువుల రేట్ చార్ట్ నిర్ణయించడం జరిగిందని అన్నారు.ఈ సమావేశంలో బి జే పీ శ్రావణ్ రెడ్డి, గాజుల రవి కాంగ్రెస్, ఎంఐఎం మజార్, ఆమ్ ఆద్మీ పార్టీ సయ్యద్ హైదర్ పాల్గొన్నారు.



## గెలుపొందిన విద్యార్థులకు గోల్డ్ మెడల్, సర్టిఫికెట్ల అందజేత



**నిర్మల్ ప్రతినిధి,డిసెంబర్22,సూర్య మేజర్ న్యూస్**

స్థానిక డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో 19వ నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించడం జరిగింది ఇందులో అండర్ 14, అండర్ 16 బాల బాలికలు పాల్గొని వివిధ క్రీడాంశాలలో ప్రతిభ కనబరచడం జరిగింది. 60 మీటర్స్ 600 మీటర్స్ లాంగ్ జంప్ షాట్ పుట్ ,జావిలిన్ త్రో, ఇతర అంశాలలో పోటీలను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నిర్మల్ జిల్లా యువజన స్పోర్ట్స్ ఆఫీసర్ నఫియా ఖాన్ , డిపిఆర్ఓ.తిరుమల పాల్గొని మాట్లాడుతూ విద్యార్థి దశలో విద్యతోపాటు క్రీడారంగాల్లో వచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఉమ్మడి జిల్లా ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులు జాతీయ స్థాయి లో జిల్లాకు అవార్డ్ తీసుకురావాలని అన్నారు. క్రీడలలో క్రీడాకారులుగా హృదయపూర్వకంగా పూర్తి నిభద్దతతో పాల్గొని విజయాలను సొంతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థి దశ పూర్తిచేసుకున్న తరువాత ఉద్యోగ అవకాశాలలో ప్రధానంగా విద్యతోపాటు క్రీడలతో చూపిన ప్రతిభను కూడా పరిగణలోకి తీసుకుంటారని తెలిపారు. క్రీడలు మానసిక శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని. మహిళలు వారిని వారు సంరక్షించుకోవడానికి క్రిడలు శారీరక దృడత్వంతో పాటు మానసిక ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని అన్నారు.అనంతరం గెలుపొందిన విద్యార్థులకు గోల్డ్ మెడల్, సర్టిఫికెట్ అందించారు.ఈ అథ్లెటిక్స్ మీట్ కు పరిశీలకులుగా పిట్ల రాజేష్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్యామూల్ పీడీలు దర్శనం దేవేందర్ ఎన్ సత్తయ్య . వ్యాయామ ఉపాధ్యాయులు వెన్నెల , గిరి,రమేష్, శ్రీలత మొదలగువారు పాల్గొన్నారు.

## ఆర్మీ ట్రైనింగ్ తీసుకుని స్వస్థలానికి విచ్చేసిన ప్రీతి బసుకు

### - ఘన -స్వాగతం పలికిన రిటైర్డ్ ఆర్మీ అసోసియేషన్

### -ప్రీతి బసు కొమురంభీం జిల్లా కే గర్వ కారణం

**కాగజ్‌నగర్,డిసెంబర్22,సూర్య మేజర్ న్యూస్**

కాగజ్‌నగర్ మండలం నజ్రూల్ నగర్ విలేజ్ నెంబర్ 10కి చెందిన వికాస్ బసు, సులేఖ బసు దంపతుల కుమార్తె ప్రీతి బసు 15 నెలలుగా ఆర్మీలో ట్రైనింగ్ తీసుకుని మొట్టమొదటిసారిగా కాగజ్నగర్ కు విచ్చేసిన సందర్భంగా శుక్రవారం కాగజ్నగర్ రైల్వే స్టేషన్ లో ఆమెకు ఘన స్వాగతం పలికారు. రిటైర్డ్ ఆర్మీ




అసోసియేషన్ సభ్యులు, కుటుంబ సభ్యులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. కొమురంభీం జిల్లా నుండి ఆర్మీకి సెలక్ట్ అయిన మొట్టమొదటి యువతిగా ప్రతి బసు నిలిచింది. నాగాలాండ్ రాష్ట్రం అస్సాం రైఫిల్స్ లో ఆమె 15 నెలల అత్యంత కష్టమైన ట్రైనింగ్ తీసుకుని రావడం కొమురం భీం జిల్లాకే గర్వ కారణమని రిటైర్డ్ అసోసియేషన్ అధ్యక్షులు శివ కుమార్ అన్నారు. అనంతరం కాగజ్నగర్ రైల్వే స్టేషన్ నుండి ఊరేగింపు తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కే. శివ, ఉపాధ్యక్షులు పాపయ్య, జనరల్ సెక్రెటరీ సునీల్ మండల్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వినాయక చాప్డె, జాయింట్ సెక్రెటరీ రమకాంత్ యాదవ్, ట్రెజరర్ శివప్రసాద్, దిలీప్ సర్కార్, రాజేష్ గోష్, తార పద మండల్, శివ పద మండల్, అజయ్ మిశ్రా, డి. శ్రీనివాస్, అనురోద్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు శుద్ధ జల యంత్రం విరాళం

**భైంసా,డిసెంబర్ 22,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం వాలేగాం గ్రామానికి చెందిన లక్ష్మి- దేవారెడ్డిల కుమారుడు ఎన్నారై ఉదయ్ రెడ్డి 25 వేల రూపాయల విలువైన శుద్ధ జల యంత్రాన్ని గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు విరాళంగా అందించారు. వీరు గతం లో కూడా 15 వేల రూపాయల విలువైన ప్రొజెక్టర్ ను పాఠశాలకు విరాళంగా ఇచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల తరపున లక్ష్మి - దేవారెడ్డి దంపతులను,ఉదయ్ రెడ్డిని ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సంజయ్ కుమార్,ఉపాధ్యాయులు సుజాత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## బాసర మున్నూరుకాపు వసతి గృహం,నిత్యాన్నధాన సత్రం స్థలం కొనుగోలుకు దాతల విరాళాలు.



కుబీర్,డిసెంబర్ 22,సూర్య మేజర్ న్యూస్

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి మాత మందిరం అతి సమీపంలో మున్నూరుకాపు వసతి గృహం, నిత్యాన్నదాన సత్రం కొరకు స్థలం కొనుగోలుకు విరాళాల సేకరణ ముధోల్ నియోజకవర్గ మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు రోళ్ళ రమేష్, ముధోల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల కుల పెద్దల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.శుక్రవారం కుబీర్ మండలం చొండి గ్రామ మున్నూరుకాపు సంఘం తరపున 51,000 రూపాయలను మున్నూరు కాపు వసతి గృహం మరియు నిత్య అన్నదాన సత్రం కొరకు విరాళంగా అందించారు.ఈ కార్యక్రమంలో ముధోల్ నియోజకవర్గం మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు రోళ్ళ రమేష్,తాలూకా మున్నూరుకాపు సంఘం కార్యవర్గ సభ్యులు చిమ్మన్ పోశెట్టి,పుప్పాల పీరాజీ, ఏకండే ధర్మరాజు,కుబీర్ మండల సంఘం అధ్యక్షులు సిద్దంవార్ వివేకానంద్,మాజీ పిఏసిఎస్ చైర్మన్ దాసరి రాందాస్,చొండి గ్రామ సంఘం అధ్యక్షులు సాయిలు,ఉపాధ్యక్షులు డి. సాయినాథ్,కోశాధికారి దరపెల్లి మధుసూదన్,సంఘం సభ్యులు డి.సాయినాథ్, టి.సురేష్, డి.సంతోష్, బి.గంగారాం, ఎ.వెంకటేష్, పి.దత్తురామ్,డి.లింగన్న,సత్యానారాయణ,బి.మధు,డి.గజేందర్, పి.శివయ్య,ఎన్.లింగన్న,ఆర్.రాములు,డి.రాజేశ్వర్,ఎం. రాజన్న,యు.సాయిలు,పి.ముత్యం,ఎ.రతన్, దేవిదాస్, కుల పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

## స్వర్గీయ కాకా వెంకటస్వామి 9 వర్ధంతి సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పంపిణీ

రామకృష్ణాపూర్, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్.



స్వర్గీయ కాకా వెంకట స్వామి 9 వర్ధంతి సందర్భంగా చెన్నూర్ నియోజకవర్గం మందమర్రి మండలము చిర్రకుంట గ్రామములో ని పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్, పంపిణీ చేయడం జరిగినది, గ్రామములో అన్నదాన కార్యక్రమము చేపట్టి పండ్లు పంపిణీ చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో చిర్రకుంట గ్రామ సర్పంచ్ ఒడ్నాల కొమురయ్య , గందే రాంచందర్, కాంగ్రెస్ నాయకులు, శ్రీమతి.రాంటెంకి విజయ, రాంటెంకి తిరుపతి, దుర్గం నాగేష్, ఓడెల సంపత్ రావు, కామెర బాలయ్య, ఎండి అబ్బు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో జంతు శాస్త్ర అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

ఆసిఫాబాద్ ప్రతినిధి 22 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్

జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో జంతు శాస్త్రం (జువాలజీ) బోధించుటకు ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఆంగ్ల మాధ్యమంలో జంతు శాస్త్రం బోధించుటకు ఆసక్తి గలవారు ఈ నెల 27వ తేదీన సాయంత్రం 4గంటల లోపు ధృవపత్రాల జిరాక్స్ ప్రతులతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జువాలజీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి ఉండాలని, ఇంటర్మీడియట్ కి బోధన అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని, వేతనం గరిష్టంగా నెలకు 18200/- ఉంటుందని తెలిపారు.

## సింగరేణిలో రాజకీయ జోక్యం లేకుండా చూస్తాము- చవ్వ మహేష్ కుమార్




శ్రీరాంపూర్, డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్: సింగరేణిలో రాజకీయ జోక్య నివారణకు చర్యలు తీసుకుంటాము. రాబోయే సింగరేణి గుర్తింపు ఎన్నికలలో తమ సంఘాన్ని గెలిపిస్తే సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని నివారిస్తామని తెలంగాణ కాంట్రాక్టు లేబర్ యూనియన్ బిఎంఎస్ అధ్యక్షులు చవ్వ మహేష్ కుమార్ తెలిపారు. ఆయన ఇందారం ఓసిపి గనులలో నిర్వహించిన గేట్ మీటింగ్లో పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో రాజకీయ జోక్యంతో గత పది సంవత్సరాల కాలంలో అనేక హక్కులు కనుమరుగైనాయని కార్మికుల సంక్షేమానికి సంబంధించిన నిధులను దుర్వినియోగం చేసినారని రాజకీయ జోక్యంతో సింగరేణి పరిపాలన విభాగం అస్తవ్యస్తంగా మారిందని పరిశ్రమకు సంబంధించిన కోట్లాది రూపాయల స్థలాలు పాఠశాలల భవనాలు కార్మికుల నివాస ప్రాంతమైన క్వార్టర్స్ ప్రజాస్వామిక పద్ధతిలో దుర్వినియోగం చేసినారని అన్నారు. దుర్వినియోగాన్ని నిర్మూలించుటకు ఖచ్చితమైన హామీతో పరిష్కారం చేస్తామని సింగరేణి నిధులు కార్మికేతర ప్రాంతాలకు తరలించి, కార్మికుల స్వచ్ఛమైన త్రాగునీరు, ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి కార్మిక బస్తీలలో సంక్షేమాన్ని మరిచినారని కోట్లాది రూపాయల కుంభకోణాలపై నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించి రూపురేఖలు మారుస్తామని తెలిపినారు. రాపిడ్ గ్రావిటీ ఫిల్టరైషన్ ద్వారా వెజ్ బోర్డు ఒప్పందం ప్రకారం ప్రతి కార్మిక కుటుంబానికి స్వచ్ఛమైన త్రాగు నీరు అందించడానికి కృషి చేస్తామని తెలిపినారు.సింగరేణి సంస్థలో ప్రైవేటీ కరణను పూర్తిస్థాయిలో అడ్డుకుంటామని కార్మికుల ద్వారా పనుల నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపినారు. సమావేశంలో పాల్గొన్న నాయకులు పాగిడి శ్రీకాంత్, అల్లంకి వసంతరావు, మేకల స్వామి, బొంపల్లి రమేష్, బుడిగ చంద్రశేఖర్, అడిగొప్పుల రాజకుమార్, లక్ష్మణ్ సతీష్, మోతె ఓదెలు, గోళ్ళ మహేందర్, బోయిన మల్లయ్య, మోహన్ పవార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

జన్నారం,డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటారు. జన్నారం మండలంలోని చింత గూ డ గ్రామానికి చెందిన ధనూరి మురళి మాతృమూర్తి అయిన లక్ష్మీ ఇటీవల మరణించడంతో శుక్రవా రం రోజున నిర్వహించే ఆమె కర్మ కార్యక్రమానికి అ దే గ్రామానికి చెందిన ఎస్సిటీ సంస్థ చైర్మన్, తెలంగాణ నేతకాని మహేూర్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్య క్షులు సాయిని ప్రసాద్ నేత ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యంతో పాటు వెయ్యి రూపాయల నగదును ఆ కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వం చా టారు. ఈ కార్యక్రమంలో ఎస్సిటీ నాయకులు దు ర్గం వినోద్ నేత, అల్లూరి వినోద్ కుమార్, ముత్తినేని రాజు, చాతరాజు హరీష్ తదితరులు పాల్గొన్నా రు.

## ఆచార్య పాఠశాలలో ఘనంగా గీతా జయంతి,గణిత దినోత్సవం

భైంసా,డిసెంబర్ 22,సూర్య మేజర్ న్యూస్

భైంసా మండలం మహాగాం గ్రామంలోని ఆచార్య ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం గీతా జయంతి,గణిత దినోత్సవ కార్యక్రమాలను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మధుకర్ మాట్లాడుతూ భగవద్గీత మానవాళికి మంచి,చెడుతో పాటుగా నైతికంగా ఎలా జీవించాలో తెలియజేసిందని అన్నారు.అంతేకాకుండా గణిత శాస్త్రంలో శ్రీనివాస రామానుజన్ చేసిన సేవలను కొనియాడారుఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## భైంసా పట్టణంలో కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన

భైంసా,డిసెంబర్ 22,సూర్య మేజర్ న్యూస్

భైంసా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందర భైంసా పట్టణ కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిందే ఆనంద్ రావు పటేల్ మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం ఇండియా కూటమి ఎంపీలను అన్యాయంగా పార్లమెంట్ నుండి సస్పెన్షన్ విధించిందని అన్నారు.అంతేకుండా ఎంపీలపై ఉన్న సస్పెన్షన్ ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లతీఫ్,రామ్ చందర్ రెడ్డి,కదం దేవ్ రావ్ పటేల్,షేక్ అంజాద్,తదితరులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి

చింతలమానేపల్లి,డిసెంబర్ 22, సూర్య మేజర్ న్యూస్

ప్రతి ఒక్కరూ సన్మార్గాన్ని, ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని శ్రీ జగదీశ్వరఆనందగిరి స్వామీ, విష్ణు దేవానందగిరి గిరి స్వామీ అలవర్చుకోవాలని అన్నారు. శుక్రవారం చింతలమానేపల్లి మండల%శీ%లోని కర్జవెల్లి గ్రామంలోని ఓంకార ఆశ్రమంలో గీతా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పతకావిష్కరణ, గీత పారాయణం, జ్యోతి ప్రజ్వలన, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అంతకంటే ముందుగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ... ధనుర్మాసం ప్రాముఖ్యతను, ధనుర్మాస వ్రతం నియమాలను భక్తులకు బోధించారు. దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా విరసిల్లాలని, ఆధ్యాత్మికత చింతనతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ఆయన భక్తులకు బోధించారు. సన్మార్గంలో నడుస్తూ.. ధర్మాన్ని రక్షించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం.

భైంసా,డిసెంబర్ 22,సూర్య మేజర్ న్యూస్

భైంసా మండలం వానల్ పాడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో శుక్రవారం గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు గణిత శాస్త్రం పై క్విజ్ పోటి నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పసుల గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులు గణిత శాస్త్రంపై పట్టు సాధించాలని అన్నారు.అంతేకాకుండా గణిత శాస్త్రంలో శ్రీనివాస రామానుజన్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గణపతి, తదితరులు పాల్గొన్నారు.

## భోసిలో ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి.

తానుర్,22 డిసెంబర్,సూర్య మేజర్ న్యూస్: మండలంలోని బోసి గ్రామంలో శుక్రవారం గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా అంతర్జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గణితశాస్త్రంలో శ్రీనివాస రామానుజన్ చేసిన కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు.

